




ప్రజాజ్యోతి
ఖమ్మం
బుధవారం 3-4-2024 పేజీలు : 6

## మినీ మ్యానిఫెస్టోతో బీజేపీ
# కరపత్రం విడుదల

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 2 ప్రజాజ్యోతి**
ఖమ్మంలో కమల వికాసం ధ్యేయంగా రెండు నెలలుగా క్షేత్ర స్థాయిలో క్యాడర్ ను బలోపేతం చేస్తున్న భారతీయ జనతా పార్టీ (బీ జే పీ) ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం సమగ్ర పురోభివృద్ధి కోసం మినీ మ్యానిఫెస్టో తో కూడిన కరపత్రాన్ని మంగళవారం విడుదల చేసింది. సంఘ సేవకుడు, విద్యావంతుడు, వ్యాపారవేత్త, పలు స్వచ్ఛంద సంస్థలకు సేవలందించిన ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు రాసిన లేఖ రూపంలో ఉన్న ఈ కరపత్రాన్ని పార్టీ సీనియర్ నాయకుల సమక్షంలో క్లస్టర్ ఇంచార్జ్ మార్తినేని ధర్మారావు విడుదల చేశారు. పార్టీ అభ్యర్థి వినోద్ రావు కి ఒక్క అవకాశం ఇస్తే జరిగే లాభాలు ఇందులో ఉన్నాయని అయన అన్నారు. “ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రతి గుమ్మం చెంతకు... మోడీ సందేశం-సర్వజన సంక్షేమం” అన్న శీర్షికతో ఉన్న కరపత్రాన్ని లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, ఐ ఐ ఎం లకు చెందిన నిపుణుల బృందం జరిపిన ప్రాథమిక అధ్యయనం ఆధారంగా ఒక ప్రణాళిక సహితంగా రూపొందించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో ఖమ్మం దరిచేరకపోవడానికి కారణం ఇక్కడ బీజేపీ ఎంపీ లేకపోవడమేనని ఈ సందర్భంగా ధర్మారావు అన్నారు. రైతులు, యువకులు, బడుగు-బలహీన వర్గాలు, గిరిజనుల శ్రేయస్సు, సంక్షేమం కోసం ఈ ప్రణాళిక రూపొందించినట్లు వినోద్ రావు అన్నారు. “చైతన్యవంతమైన ఈ గడ్డబిడ్డగా నన్ను బాధించే అంశాల్లో మన యువత భారీగా వలస పోవడం ఒకటి. విద్యావ్యవస్థను ఇండస్ట్రీతో అనుసంధించి ఉపాధి అవకాశాలు మెరుగుచేసేలా ఒక పథకాన్ని రూపొందిస్తున్నాం. ఈ ప్రాంతాన్ని ఔత్సాహిక పారిశ్రామికవేత్తల హబ్ గా నేను తీర్చిదిద్దగలను. ఇలాంటి అనేక అంశాలు ఇందులో ఉన్నాయి,” అని అయన చెప్పారు. ఈ ఎన్నికల్లో గెలిస్తే ఈ మానిఫెస్టో ను తుచ తప్పక అమలుచేసే ప్రయత్నం చేస్తానని అయన హామీ ఇచ్చారు. ప్రతి కార్యకర్తా ఈ కరపత్రాలను ప్రజల చెంతకు చేర్చి క్షేత్రస్థాయిలో చర్చ జరపాలని ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్య నారాయణ పిలుపునిచ్చారు. పార్లమెంట్ ప్రభారీ నంబూరి రామలింగేశ్వర్ రావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అసెంబ్లీ కన్వీనర్ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య ,దొంగల సత్య నారాయణ మరియు వివిధ మోర్చాల నాయకులు , కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రభుత్వాన్ని వదిలే ప్రసక్తే లేదు : ఎంపీ నామ

**- పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి... ఎకరాకు రూ.25 వేలు పరిహారం చెల్లించాలి..**
**రైతు సమస్యలపై నామ నేతృత్వంలో కలెక్టర్ గౌతమ్ కు వినతి పత్రం అందజేసిన బీఆర్ ఎస్ ప్రతినిధి బృందం...**

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 2 ప్రజాజ్యోతి**
ప్రజలు , రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, పంట నష్టపోయిన రైతులకు సత్వరమే ఎకరాకు 25 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని , ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అదనంగా ఇస్తానన్న 500 రూపాయలు బోనస్ ను తక్షణమే ఇవ్వాలని, మంచినీటి ఎద్దడి లేకుండా సమస్యను మిగతా 6లో...

# పాయపూర్ చెరువు ఆక్రమణపై జిల్లా అధికార యంత్రాంగం సీరియస్



**- సర్వేపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న సొసైటీ సభ్యులు,రైతులు**

**- మలి విడతా కొనసాగిన సర్వే**

మిగతా 3లో...

# ప్రయాణికులకు 60 రోజుల ఉచిత మజ్జిగ పంపిణీ

## ప్రారంభించిన డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి, ఎస్సై షాకీర్



**కల్లూరు ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి):** కల్లూరు బస్టాండ్ నందు ఆర్టీసీ సత్తుపల్లి డిపో వారి ఆధ్వర్యంలో 60 రోజులపాటు ప్రయాణికులకు అందించే ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం సత్తుపల్లి డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి స్థానిక ఎస్సై షాకీర్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ సత్తుపల్లి డిపో పరిధిలో కల్లూరు బస్టాండ్ నందు గత రెండు సంవత్సరాలుగా ప్రయాణికులకు ఆర్టీసీ సిబ్బందికి దాతల సహకారంతో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.దీనిలో భాగంగా ఈ సంవత్సరం ప్రయాణికులకు దాతల సహకారంతో 60 రోజులపాటు ఉచిత మజ్జిగ పంపిణీ చేయాలని సంకల్పించినట్లు ఆమె తెలిపారు.మొదటి సంవత్సరం 30 రోజులపాటు పంపిణీ చేశామని,రెండవ సంవత్సరం 50 రోజులపాటు ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసినట్లు మూడో సంవత్సరం 60 రోజులు ప్రయాణికులందరికీ ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయాలని సంకల్పంతో ముందుకు వెళుతున్నట్లు ఆమె ఈ సందర్భంగా అన్నారు.మొదటి రోజు ఆర్టీసీ సత్తుపల్లి డిపో కార్గో ఎగ్జిక్యూటివ్ ఎస్కే మునీర్ పాష 200 మంది ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసినట్లు ఆమె వివరించారు.సత్తుపల్లి డిపో పరిధిలో ఏ కార్యక్రమం మొదలుపెట్టిన ముందుగా కల్లూరు ప్రాంతవాసులు ముందుకు వచ్చి తమ దా తృత్వాన్ని చాటుకోవడం అభినందనీయమని అన్నారు. గత రెండేళ్లుగా వేసవిలో ప్రయాణికులకు కూలింగ్ వాటర్ తో పాటు ఉచిత మజ్జిగ పంపిణీ చేస్తున్న దాతలను ఆమె అభినందించారు.స్థానిక ఎస్సై షాకీర్ మాట్లాడుతూ దాతలు తమ దాతృత్వాన్ని చాటుతూ ప్రయాణికులు అందరికీ ఉచిత మజ్జిగ పంపిణీ చేయడం హర్షణీయమని పేర్కొన్నారు.రాష్ట్రంలో ఎక్కడా లేదని కొత్త సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈ సంవత్సరం కూడా మజ్జిగ పంపిణీ చేయడం సంతోషించదగిన విషయమని అన్నారు.దాతలు వారి పుట్టినరోజులు,పెండ్లి రోజులు సందర్భంగా ప్రయాణికుల మధ్య జరుపుకోవడం సంతోషకరమని అన్నారు.అనంతరం ఎస్ఐ షాకీర్ ను డిపో మేనేజర్ దుశ్యాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, కార్గో ఎగ్జిక్యూటివ్ ఎస్కే మునీర్ పాషా,సేఫ్టీ డ్రైవర్ రెడ్డి, ట్రాఫిక్ గైడ్ వెంకటేష్ ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ రోజున నిర్వహించవలసిన విధివిధానాలపై ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణను ఇచ్చిను జిల్లా కలెక్టర్ వి పి గౌతం



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 2 ప్రజాజ్యోతి**

పోలింగ్ రోజున చేయవలసిన విధులు, బాధ్యతలపై ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పూర్తి అవగాహన కలగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాలల్లో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులు, బాధ్యతలపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పాలేరు, మధిర, సత్తుపల్లి సెగ్మెంట్ ల, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాలలో ఖమ్మం, వైరా నియోజకవర్గ పీవో, ఏపీవో లకు శిక్షణా కార్యక్రమ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ రోజున నిర్వహించే విధుల పట్ల, ఇవిఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన పొందాలని తెలిపారు. పోలింగ్ ఏజెంట్లకు సీక్రెసి ఓటింగ్, పోలింగ్ నియమాలపై వివరించాలని, పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహించే విధానంపై వారికి వివరించాలని, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ జరపాలని, మాక్ పోలింగులో 50 కి తక్కువ కాకుండా ఓట్లు వేయాలని, రిజల్ట్ చూసిన తర్వాత ఈవీఎం యంత్రాన్ని క్లియర్ చేయాలని, అనంతరం అసలైన పోలింగుకు సన్నద్ధం కావాలని సూచించారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వి.వి.ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడంపై అవగాహన ఉండాలన్నారు. హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, హ్యాండ్ బుక్ లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని సేకరించుకోవాలని, ఫారములు, స్టాచ్యుటరీ, నాన్ స్టాచ్యుటరీ కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్ లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్ పై, పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షూట్స్ పై అవగాహన పొందాలని, ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం -7 లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించాలని, ఓటర్లకు అవసరమైన సహాయం అందించడానికి బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే వారు ఫారం-12ఏ, ఫారం-12 ద్వారా ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, పోస్టల్ బ్యాలెట్ లు పొంది, ఖచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటర్ హెల్ప్ లైన్, సి-విజిల్ యాప్ లను డౌన్లోడ్ చేసుకోవాలని, ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. గత ఎన్నికల అనుభవాల దృష్ట్యా ఏవేని పొరపాట్లు ఉంటే సరిదిద్దుకొని, ఎన్నికల నిర్వహణ వంద శాతం విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. శిక్షణా కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాలను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించి, ఇవిఎం యంత్రాలతో హాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రం సింగ్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, మదన్ గోపాల్ తహశీల్దార్లు, అధికారులు తదితరులు ఉన్నారు.

## పువ్వాడ నగర్, కెసిఆర్ నగర్ పేదలకు న్యాయం చెయ్యాలి



**ఖమ్మం ఏప్రిల్ 2 ప్రజాజ్యోతి :** కెసిఆర్ నగర్ ఫ్రీడమ్ ఫైటర్ల సమస్యగాని, రఘునాథపాలెం మండలంపువ్వాడ నగర్ పేదల ఇల్లులు కూల్చివేత పై తక్షణమే రెవిన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి , మంత్రి తుమ్మల నాగేశ్వ రావు జిల్లా కలెక్టర్ మౌనం వీడి పేదలకు న్యాయం చెయ్యాలి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం డిమాండ్ చేశారు. ఈ రోజు సిపిఐ ముఖ్యల సమావేశంలో సలాం మాట్లాడుతూ పేదలపై అరాచకాన్ని మానుకోవాలని ఓ పథకం ప్రకారంగా ఖమ్మం నియోజకవర్గంలో ఇలాంటి ఘటనలు జరుగుతున్నయని గత అధికారులు ఇప్పుడున్న ఉన్న అధికారుల పై విచారణ జర్పించాలని నిజ నిర్ధారణ కమిటీ వెయ్యాలని చూస్తుంటే పాతసారా కొత్త సీసాతో వచ్చినట్టుందని తీవ్రంగా విమర్శించారు తక్షణమే పేదలకు ఇచ్చిన ప్లాట్లను వాళ్ళకే ఒప్పుజప్పి నష్ట పరిహారము ఇప్పించాలని దొంగ బడబాబుల సంగతి చూడాలని సలాం డిమాండ్ చేశారు లెనిన్ నగర్ లో జరిగిన సమావేశానికి %ంఎ% చానా అధ్యక్షత వహించారు. సిపిఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సంబశివారెడ్డి, జ్వాలా నర్సింహారావు, ఎండీ రెహమాన్, డి.శేఖర్ నాయక్, %ఎ% పిచ్చాయ్య, %ంఎ% రెహమాన్, %ఎతీ% ఖాసీం పాషా, దుర్గ నాథ్, భద్రం తదితరులు పాల్గున్నారు.

## నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన గౌడ సంఘం నాయకులు

ఖమ్మం లీగల్ ఏప్రిల్ 2 ప్రజాజ్యోతి



ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన నేరెళ్ల శ్రీనివాసరావును తెలంగాణా గౌడ సంఘం గౌరవ అధ్యక్షుల డాక్టర్ బొల్లి కొండ శ్రీనివాస్ రావ్ గౌడ్ (ఆర్థో పెడిక్) , జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపేటి వెంకటేశ్వర్లు గౌడ్ , జిల్లా కోశాధికారి వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ప్రవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పర్సరమేష్ గౌడ్, గోపా ఉపాధ్యాయులు తోడేటి దుర్గా ప్రసాద్ గౌడ్ , గౌడసంఘ నాయకులు కృష్ణ గౌడ్ , ఉపేందర్ గౌడ్ , పామర్తి నాగేశ్వరావు గౌడ్, తోట వెంకటేశ్వర్లు గౌడ్ , ఎరకల కోటి గౌడ్ , ఆలూరి నరేందర్ గౌడ్ తదితరులు కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానించారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ గౌడ్ 314వ వర్ధంతి వేడుకలు

ఖమ్మం ఏప్రిల్ 2 ప్రజాజ్యోతి



సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ గౌడ్ 314వ వర్ధంతి సందర్భంగా లకారం ట్యాంక్ బండపై ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణా గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ బొల్లికొండ శ్రీనివాస్ గౌడ్ పాల్గొ న్నారు. వీరితో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంపటి వెంకటేశ్వర్లు గౌడ్ , జిల్లా కోశాధికారి వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్, తెలంగాణా ప్రవేట్ జూని యర్ లెక్చరర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పరసా రమేష్ గౌడ్, గోపా ఉపాధ్యక్షుడు తోడేటి దుర్గా ప్రసాద్ గౌడ్, గౌడ సంఘం నాయకులు కృష్ణ గౌడ్, ఉపేందర్ గౌడ్, పామర్తి నాగేశ్వరావు గౌడ్, తోట వెంకటేశ్వర్లు గౌడ్, ఎరకల కోటి గౌడ్, ఆలూరి నరేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# నవోదయ ఫలితాలలో గిరిజన విద్యార్థి కేతన్ ఉత్తమ ప్రతిభ



**బోనకల్, ఏప్రిల్03, ప్రజాజ్యోతి:** జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఇటీవలే ప్రకటించిన ఆరో తరగతి పరీక్ష ఫలితాలలో మండల పరిధిలోని రావినూతల గ్రామం తూర్పు తండాకు చెందిన భూక్య గోవిందు మంగమ్మ దంపతుల కుమారుడు భూక్య కేతన్ రావినూతల గ్రామంలోని శ్రీవాణి విద్యాలయంలో ఐదో తరగతి చదువుతున్నాడు.ఆరవ తరగతిలో ప్రవేశం కొరకు కూసుమంచిలో చరణ్ కోచింగ్ సెంటర్ నందు నవోదయ కోచింగ్ తీసుకొని ఇటీవల నవోదయ ప్రకటించిన ఎంట్రన్స్ పరీక్షల ఫలితాలలో సత్తా చాటి పాలేరు నవోదయ కళాశాలలో సీటు సంపాదించి గిరిజన బిడ్డలకు ఆదర్శంగా నిలిచాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరపనేని మల్లికార్జునరావు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున రావు మాట్లాడుతూ భూక్య కేతన్ ను ఆదర్శంగా తీసుకొని పాఠశాలలోని పిల్లలందరూ ఈ విధంగా సత్తా చాటి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. నవోదయలో సీటు సాధించిన గిరిజన బిడ్డ భూక్య కేతన్ కు తండా గిరిజన పెద్దలు,నాయకులు అభినందనలు తెలిపారు. గిరిజన పెద్దలు మాట్లాడుతూ కేతన్ ను ఆదర్శంగా తీసుకొని పిల్లలందరూ చదువుల్లో రాణించి తల్లిదండ్రులకు,గిరిజన వాసులకు,పాఠశాల సిబ్బందికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.

## మల్లు నందిని విక్రమార్కకి టికెట్ కేటాయించాలని కోరుతూ అన్నదాన వితరణ

**మధిర ఏప్రిల్ 2 ప్రజాజ్యోతి**



కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్కకి కేటాయించాలని కొరుతూ అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు మధిర పరిసర ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కోనా సత్యనారాయణ గుప్తా ఫౌండేషన్ అధ్యక్షులు కోనా నరసింహారావు దంపతులు ఆధ్వర్యంలో అన్నదాన వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఎనలేని కృషి చేశారని ఆయన గుర్తు చేసుకున్నారు అంతేగాక ఖమ్మం జిల్లాలోనే తొమ్మిది స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ విజయాన్ని అందించడంలో మల్లు భట్టి విక్రమార్క తో పాటు ఆయన సతీమణి మల్లు నందిని కీలక పాత్ర పోషించారని కొనియాడారు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వారి సేవలను గుర్తించి మల్లు నందిని విక్రమార్కకు ఖమ్మం పార్లమెంట్ సీటు కేటాయించటం సమంజసం అని జిల్లా ప్రజల అండదండలతో ఆమె భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని వెంటనే అధిష్టానం త్వరితగతన నిర్ణయం తీసుకొని మల్లు నందిని ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటన చేయాలని కోరారు ఈ సందర్భంగా అధిష్టానం నిర్ణయం తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పెద్దలు తమ వంతు సహకారం అందించాలని కోరుతూ సామాజిక సేవా దృక్పథంతో పేద అనాథలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి తమదైన శైలిలో కోరారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ బ్లాక్ కమిటీ అధ్యక్షులు చావా వేణు, కాంగ్రెస్ 17వ డివిజన్ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ 16వ డివిజన్ అధ్యక్షులు పైలవరపు చక్రి, మరియు కాంగ్రెస్ నాయకులు కర్లపాటివాసు ,జివిఆర్, పాషా వీనస్ ఖాన్, మహిళా కాంగ్రెస్ నాయకులు రసీద్దీన్ బేగం తదితరులు పాల్గొన్నారు

# స్వీప్ కార్యక్రమంలో భాగంగా 5కే రన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 02 ప్రజాజ్యోతి**

ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వీలుగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో మంగళ వారం ఉదయం 'ఐ ఓట్ ఫర్ షూర్' అనే నినాదంతో నిర్వహించిన 5కె రన్ ఉత్సాహంగా సాగింది. వివిధ వర్గాల వారు స్వచ్ఛందంగా 5కె రన్ లో పాల్గొని ప్రజాస్వామ్య పరిణతి చాటారు. వివిధ శాఖల అధికారులతో పాటు యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు, యువతీ యువకులు పెద్ద ఎత్తున 5కె రన్ లో భాగస్వాములయ్యారు. 5కె రన్ విజయవంతానికి ముందస్తుగానే అధికారులు విస్తృత స్థాయిలో చేపట్టిన ఏర్పాట్లు సత్ఫలితాలు ఇచ్చాయి. సర్దార్ పటేల్ స్టేడియం నుండి చేపట్టిన 5కె రన్ ను జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్, మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్స్ సత్యప్రసాద్, మధుసూదన్ నాయక్, జెండా ఊపి ప్రారంభించారు. ఐ ఓట్ ఫర్ షూర్ అనే నినాదాలు రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ వివిధ వర్గాల వారు సర్దార్ పటేల్ స్టేడియం నుంచి లకారం పార్క్ వరకు పరుగు నిర్వహించారు. పరుగులో ప్రతిభ కనబరిచిన నలుగురికి జిల్లా కలెక్టర్ నగదు బహూకరించారు. అనంతరం అందరూ కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడు తూ 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 5కె రన్ లో వెయ్యి మంది యువత పాల్గొన్నారని, వీళ్ళందరూ కూడా తప్పనిసరిగా ఓటర్ గా పేరు నమోదు చేసుకోవాలని, నమోదు చేయడానికి ఏప్రిల్ 14 లాస్ట్ డేట్ అని, నమోదయిఉంటే ఓటు హక్కుని తప్పనిసరిగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి మే 13వ తారీకు ఉపయోగించుకోవాలని సూచించారు. సి విజిల్ యాప్ గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, ఈ యాప్ ని డౌన్లోడ్ చేసుకుని, రాజకీయ నాయకులు ప్రలోభాలకు గురి చేస్తే ఒక ఫోటోతీసి పంపిస్తే టీం వెంటనే అక్కడికి వెళ్లి వాళ్ళని అదుపులోకి తీసుకుంటుందని చెప్పారు.మునిసిపల్ కమిషనర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని, 13వ తేదీన జరిగే ఎన్నికల్లో వినియోగించుకోవాలని కోరారు. ఓటరు హెల్ప్ లైన్ యాప్ ద్వారా వారి ఓటు హక్కు ఎక్కడ ఉందో తెలుసుకోవచ్చని, సి విజిల్ యాప్ ద్వారా అవినీతి అక్రమాలను అరికట్టవచ్చని చెప్పారు. 5కె రన్ లో పాల్గొన్న , శిక్షణ కలెక్టర్ మయాంక్ సింగ్, యూవరాజ్, డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాయపూర్ చెరువు ఆక్రమణపై జిల్లా అధికారయంత్రాంగం సీరియస్

**- సర్వేపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న సొసైటీ సభ్యులు,రైతులు - మలి విడతా కొనసాగిన సర్వే**




**కల్లూరు ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి):** మండల పరిధిలో పాయపూర్ గ్రామ రెవెన్యూ పరిధి పెద్ద చెరువు(ఊర చెరువు) శిఖం భూమి ఆక్రమణ పై జిల్లా అధికార యంత్రం సీరియస్గా తీసుకున్నట్లు సమాచారం.ఆ క్రమంలో ఇటీవల ప్రజాజ్యోతి పత్రికలో ప్రచురించిన చెరువు శిఖం భూమిని ఆక్రమించి పలు రకాలుగా మట్టి తోలకాలు జరిపి మెరక భూమిగా తయారు చేస్తున్నారు.దీనిపై చెరువు పరిధిలో గల ఆయకట్టు రైతులు సంబంధిత అధికారులకు సమాచారం అందించగా శిఖం భూమితో పాటుగా,చెరువు పరిధిలో భూమిపై జలవనరుల శాఖ, రెవెన్యూ శాఖ తమ సిబ్బందితో చెరువు ప్రదేశానికి చేరుకొని మట్టి తోలకాలతో పాటు మెరక భూమిగా మార్చే ఆక్రమణను అడ్డుకున్నారు.ఈ చెరువు పరిధిలో 242 సర్వే నెంబర్ లో గల 50 ఎకరాలు భూమిపై 6 సంవత్సరాల క్రితం అప్పటి రెవెన్యూ అధికారులు కుమ్మక్కై పది మంది వ్యక్తులకు సగటున 5 ఎకరాలు చొప్పున ఆక్రమణదారులు పేరిట కేటాయిస్తూ అక్రమంగా పట్టాదారు పుస్తకాలు జారీ చేశారు.నాటి నుంచి అక్రమంగా పాస్ పుస్తకాలు పొందిన వ్యక్తులు ప్రభుత్వం తరపున ఏడాదికి ఎకరానికి 10వేల రూపాయల పెట్టుబడి సహాయం కూడా పొందుతున్నారని సమాచారం. పై విధంగా చెరువు భూమిని ఆక్రమించి తద్వారా రెవెన్యూ శాఖ వారి అండదండలతో పాస్ పుస్తకాలు పొందిన వ్యక్తులు బ్యాంకుల ద్వారా లక్షల రూపాయల రుణాలు కూడా పొంది ఉన్నారని తెలిసింది. అలా అక్రమ పాస్ పుస్తకాలపై పత్రికల్లో ప్రచురించిన కథనాలపై జిల్లా కలెక్టర్ సీరియస్గా తీసుకొని కల్లూరు మండల రెవెన్యూ,జలవనరుల శాఖ సమగ్ర సర్వే చేసి తదుపరి ఆదేశాలు నిమిత్తం నివేదిక పంపమని కోరడం జరిగిందని తెలిసింది.దీంతో రెవెన్యూ,జలవనరుల శాఖ అధికారులు గత శనివారం పాయపూరు పెద్దచెరువులో చెరువు పై సంయుక్తంగా సర్వే చేసి,చెరువు విస్తరణ హద్దులు నిర్ణయించడం జరిగింది.జిల్లా అధికారుల ఆదేశాలతో మంగళవారం నాడు కూడా జలవనరుల శాఖ డి ఈ రత్నాకర్ తమ సిబ్బందితో సదరు చెరువు ప్రదేశంకు చేరుకొని సర్వే నిర్వహించగా చెరువు అలుగును ప్రామాణికంగా తీసుకొని ఎఫ్ టి ఎల్ తో చెరువు సామర్థ్యం హద్దులు గుర్తించటం జరిగిందని తెలిపారు.సదరు చెరువు పై రెవెన్యూ ,జలవనరుల శాఖ సంయుక్తంగా నిర్వహించిన నివేదికల ఆధారంగా జిల్లా అధికార యంత్రాంగం తగిన విధంగా చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికార వర్గాల సమాచారం తెలియ వచ్చింది.

**తాజాగా 15 ఎకరాల చెరువు భూమి ఆక్రమించి సాగుకు సన్నాహాలు**

చెరువు పరిధిలో గల సుమారు 15 ఎకరాల పైగా భూమిని కొంతమంది వ్యక్తులు ఇప్పటికే ఆక్రమించి సదరు భూమిపై మట్టి తోలకాలు జరిపి సాగు వినియోగంలోకి తెచ్చేందుకు మెరక భూమిగా తయారు చేయుచున్నారు.ఈ భూమి మెరక భూమిగా మారకుండా అధికారులు ఆదిశగా చర్యలు తీసుకుని సదరు చెరువును, భూమిని రక్షించే విధంగా ఆక్రమణకు దారి తీయకుండా రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**సర్వేలపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న సొసైటీ సభ్యులు,రైతులు**

చెరువులో కబ్జాకు గురైనట్టు భూమిని వదిలిపెట్టి,సర్వే చేయడంతో రైతులు,సొసైటీ అధ్యక్షులు కారుమంచి శ్రీను, మాజీ అధ్యక్షులు రాములు జరిగిన సర్వే పై అనుమానాలు వ్యక్తం చేశారు.సరైన న్యాయం జరగకపోతే,కబ్జాకు గురైన భూమిని తిరిగి రప్పించేందుకు తప్పకుండా మరొకసారి అధికారులచేత సర్వే చేపించటం జరుగుతుందని అన్నారు.


# సోదర భావంతో ఆడి పోటీల్లో విజేతలుగా నిలవండి

**ఏప్రిల్ 14 న అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా.. స్టార్ యూత్ ఆధ్వర్యంలో క్రీడల పోటీలు**



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 2, ప్రజాజ్యోతి :** తిరుమలయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో స్టార్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం సందర్భంగా... క్రికెట్, వాలీబాల్, షటిల్ టోర్నమెంట్ ను నిర్వహించారు. అయితే ఈ పోటీలను సోమవారం రోజున బచ్చోడు గ్రామ పెద్దల సమక్షంలో స్టార్ యూత్ వారు ఉల్లాసంగా ప్రారంభించారు. ముందుగా టీం మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం, మేనేజ్మెంట్ టీం సభ్యులు మాట్లాడుతూ.. పోటీలో పాల్గొంటున్న ప్రతి క్రీడాకారులకు అభినందనలు తెలిపారు, ఎంపైర్ల నిర్ణయానికి గౌరవించి ప్రతి ఒక్కరూ మేనేజ్మెంట్కు సహకరించాలని ఎలాంటి ఘర్షణలు జరగకుండా ఎన్నికల కోడ్ ను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒకరు సోదరా భావంతో ఆడాలని వారు అన్నారు. అదేవిధంగా గ్రామ పెద్దలు, జక్కుల యాదగిరి, గొర్రెపాటి రమేష్, ఆమంచి దయాకర్, గుర్రపాటి రవీందర్ మాట్లాడుతూ.. క్రీడలు అనేవి మానసిక ఉల్లాసం తో పాటు సంపూర్ణమైన ఆరోగ్యానికి దోహదపడతాయని, సోదర భావాన్ని పెంపొందిస్తాయని క్రీడాకారుడు కూడా అదే భావంతో క్రీడల్లో పోటీ పడి విజేతలుగా నిలవాలని ఎవరు కూడా ఘర్షణలకు పోకుండా విజయం కోసం పోటీ ఉండాలి అని తెలుపుతూ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ పోటీల్లో వాలీబాల్ ప్రథమ, ద్వితీయ బహుమతులను బోల్ల వెంకట్రావు, భూక్య బాలు అందిస్తుండగా.. షటిల్ పోటీలకు రావణ బోయిన వెంకన్న, గంధం నాగరాజులు బహుమతులు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి కొండలు, పులిపలుపుల రమేష్, విన్నబోయిన శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## నవోదయలో ప్రతిభ చాటిన బచ్చోడు విద్యార్థి



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 2, ప్రజాజ్యోతి :** జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఇటీవల ప్రకటించిన ఆరో తరగతిలో ప్రవేశ పరీక్ష ఫలితాలలో ఖమ్మం జిల్లా, తిరుమలయపాలెం మండలం, బచ్చోడు గ్రామ విద్యార్థిని అంగిరేకుల రాఘవ, తండ్రి రమణ ప్రతిభ చాటాడు, దమ్మయిగూడెం ఎవర్ షైన్ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థి రాఘవ, కూసుమంచి మండలంలోని చరణ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కోచింగ్ తీసుకోవడం వల్లనే పాలేరు నవోదయలో విద్యాలయంలో సీటు వచ్చిందని తండ్రి రమణ, హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటు రాఘవ ప్రతిభకుప్రకు పాఠశాల యజమాన్యం భద్రం, అధ్యాపక బృందం రాఘవను అభినందించారు. రాఘవ పేద విద్యార్థి అయి ఉండి తండ్రి రమణ కష్టపడుతూ ధమ్మాయిగూడెం ఎవర్ షైన్ పాఠశాలలో చదివిస్తున్నాడు ఈతరుణంలోనే నవోదయ ప్రవేశ పరీక్షల్లో జవహర్ నవోదయ ఆరో తరగతిలో ప్రవేశానికి అర్హత సాధించడంతో మండల, గ్రామ ప్రజలు అతనిని అభినందించారు.

# బిజెపి ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ సమావేశం నిర్వహించిన తాండ్ర వినోద్ రావు




**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 2 ప్రజాజ్యోతి.** ఖమ్మం నగరంలోని సప్తపది ఫంక్షన్ హాల్ లో ఖమ్మం నియోజకవర్గ శక్తి కేంద్ర ఇన్చార్జిలతో బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగామాజీ ఎమ్మెల్యే ధర్మారావు మాట్లాడుతూశక్తి కేంద్రాల ఇన్చార్జిలు సాయి గణేష్ ను స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎంపి తాండ్ర వినోద రావు గెలుపు కోసం శ్రమించాలని కోరారు. సోషల్ మీడియా వేదికగా, జనం రద్దీగా ఉండే ప్రదేశంలో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి చర్చించాలని కోరారు. బిజెపి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, రాష్ట్ర ప్రభుత్వం తన ప్రయోజనాల కోసం ఆ నిధులను వినియోగించుకుంటుందని అన్నారు. అదే ఖమ్మం జిల్లా ఎంపీ అభ్యర్థిగా బిజెపిని గెలిపిస్తే ఆ నిధులను జిల్లా ప్రజలకు ఉపయోగించవచ్చని వివరించారు. ఈసారి ఎన్నికల్లో ఖమ్మం జిల్లా గడ్డపై బీజేపీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఖమ్మం జిల్లాకు సుమారు 1200 కోట్ల వరకు నిధులను కేటాయించిందని, వాటిలో ముఖ్యంగా ఖమ్మం నుండి హైదరాబాద్ విజయవాడ వంటి మహానగరాలకు నేషనల్ హైవే లను ప్రకటించిందన్నారు. ఖమ్మం జిల్లా బిజెపి పార్టీ ఎప్పుడు ప్రజల తరపున పోరాడుతూనే ఉంటుందని దానికి నిదర్శనమే వెలుగుమట్ల స్థల బాధితులు తరపున బిజెపి పోరాడి వారికి స్థలాలు కేటాయించిందని అన్నారు. అదేవిధంగా గొల్లపాడు లో స్థలాలు కోల్పోయిన బాధితులకు కూడా బిజెపి అండగా ఉండి వారికి వేరొక చోట స్థలాలను కేటాయించే వరకు పోరాడిందని అన్నారు. ఇవే కాకుండా సుమారు 25 ఏళ్ల క్రితం ఖమ్మం రైల్వే స్టేషన్ నిర్మాణం జరిగిందని ఆ తర్వాత నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చి దానికి నిధులు కేటాయించి అభివృద్ధి చేసిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం 20 లక్షల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు నిధులు కేటాయించిందని వాటిని గత ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని తెలిపారు. కరోనా వచ్చిన నాటి నుండి పేదలకు అందే రేషన్ బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని, మరో రెండేళ్లపాటు అంటే ఆరేళ్లపాటు నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు.బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ ఈసారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అని , 400 సీట్లు వస్తాయని ఇప్పటికే అన్ని సర్వేలు చెబుతున్నాయని అన్నారు. అయితే ఆ 400 సీట్లలో ఖమ్మం కూడా ఉండాలని దానికి శక్తి కేంద్రాల ఇన్చార్జిలు శక్తివంచన లేకుండా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ 45 రోజులపాటు శ్రమించి శక్తి కేంద్రాల ఇన్చార్జిలు పనిచేస్తే బిజెపి ఖమ్మం జిల్లా సీట్ కైవసం చేసుకుంటుందని అన్నారు. ఖమ్మం జిల్లా లో పుట్టిన బిడ్డగా ఇక్కడ సమస్యలు పూర్తిగా తనకు తెలుసని తను ఎంపీగా గెలిపిస్తే పెద్ద ఎత్తున నిధులు ఖమ్మం కు తీసుకొని వస్తానని తెలిపారు. ఎన్నికల్లో ఖమ్మం జిల్లా బిజెపి నుండి ఒక్క అవకాశం అనే నినాదంతో ముందుకు వెళ్దామని పిలుపునిచ్చారు. తను ఎంపీగా గెలిస్తే తను మాత్రమే గెలిచినట్లు కాదని జిల్లాలో ఉన్న ప్రజలంతా ఎంపీగా గెలిచినట్లేనని అన్నారు. ఎన్నికలకు సమయభావం తక్కువగా ఉందని శక్తి కేంద్రాల ఇన్చార్జిలు ప్రతి ఇంటికి వెళ్లి బిజెపి అందిస్తున్న పథకాల గురించి వివరించాలని సూచించారు. అసెంబ్లీ ఇంచార్జి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ తన పాలనలో కొత్త చరిత్రను లిఖించారని అన్నారు. గత పదేళ్లుగా 'సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్' అనే నినాదంతో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, అసెంబ్లీ కన్వినర్ అల్లిక అంజయ్య, 7వ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, శ్యామ్ రాథోడ్, మరియు 1టౌన్ అధ్యక్షులు పిల్లమర్రి వెంకట్, 2టౌన్ అధ్యక్షులు తాజ్యోత్ భద్రం, సీనియర్ నాయకులు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధులు వెంకటనారాయణ, వీరవెల్లి రాజేష్, ఏపురి నాగేశ్వరావు, మరియు ఇతర రాష్ట్ర జిల్లా నాయకులు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన దయాకర్ రెడ్డి



**ఖమ్మం రూరల్ ఏప్రిల్ 2 ప్రజాజ్యోతి** నాయుడుపేట యూత్ ఆధ్వర్యంలో 15రోజులుగా కొనసాగిన పాలేరు నియోజకవర్గ క్రికెట్ టోర్నీ మంగళవారం ముగియగా మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఫైనల్ మ్యాచ్లో తిరుమలాయపాలెం మండలం కేశవాపురం జట్టు ప్రథమ, ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట జట్టు ద్వితీయ స్థానాల్లో నిలవగా క్రీడాకారులకు ట్రోఫీ, నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడా పోటీల వల్ల చక్కటి స్నేహభావం నెలకొంటుందని, క్రీడా స్ఫూర్తి పెంపొందుతుందని అన్నారు. మంత్రి పొంగులేటి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అనేక చర్యలు తీసుకుంటారని అభయమిచ్చారు.

**మారెమ్మ అమ్మవారి సన్నిధిలో చిన్నారికి దీవెన.**

రెడ్డిపల్లిలోని మారెమ్మ తల్లి అమ్మవారి సన్నిదానంలో ముత్తగూడెం మాజీ సర్పంచ్ గోనె భుజంగరెడ్డి కుమార్తె మొదటి పుట్టిన రోజు వేడుకను నిర్వహించగా... రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి దయాకర్ రెడ్డి ఆ చిన్నారిని ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు. అలాగే నాయుడు పేటలో కాంగ్రెస్ నాయకురాలు రజిని కుమారుడు అనారోగ్యంతో బాధ పడుతుండగా దయాకర్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, జిల్లా మహిళా నాయకురాలు కొంగర జ్యోతిర్మయి, నాయకులు అజ్మీరా అశోక్ నాయక్, కొప్పుల చంద్రశేఖర్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బాణోతు భాస్కర్, హరి, మెండె వెంకటేష్ యాదవ్, రానేరు మురళి, మల్లయ్య, మహేష్, కోటయ్య, బాణోతు బాబూరావు, జగదీష్, మందడపు నాగమణి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ రోజు ప్రిసైడింగ్ అధికారుల విధులు బాధ్యతలపై ఇచ్చే శిక్షణ కార్యక్రమాన్ని తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్



**ఖమ్మం కార్పొరేషన్ ఏప్రిల్ 2 ప్రజాజ్యోతి**
పోలింగ్ రోజున చేయవలసిన విధులు, బాధ్యతలపై ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని %ూజు=ూ% కమిషనర్ ఖమ్మం ఆదర్శ్ సురభి అన్నారు. ఈరోజు , ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాలల్లో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులు, బాధ్యతలపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని కమిషనర్ తనిఖీ చేశారు . ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాలలో ఖమ్మం, వైరా నియోజకవర్గ పీవో, ఏపీవో లకు శిక్షణా కార్యక్రమ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పోలింగ్ రోజున నిర్వహించే విధుల పట్ల, ఇవిఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన పొందాలని తెలిపారు. పోలింగ్ ఏజెంట్లకు సీక్రెసి ఓటింగ్, పోలింగ్ నియమాలపై వివరించాలని, పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహించే విధానంపై వారికి వివరించాలని, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ జరపాలని, మాక్ పోలింగులో 50 కి తక్కువ కాకుండా ఓట్లు వేయాలని, రిజల్ట్ చూసిన తర్వాత ఈవీఎం యంత్రాన్ని క్లియర్ చేయాలని, అనంతరం అసలైన పోలింగుకు సన్నద్ధం కావాలని సూచించారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడంపై అవగాహన ఉండాలన్నారు. హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, హ్యాండ్ బుక్ లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని సేకరించుకోవాలని, ఫారములు, స్టాచ్యుటరీ, నాన్ స్టాచ్యుటరీ కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్ లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్ పై, పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షూట్స్ పై అవగాహన పొందాలని, ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం -7 లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించాలని, ఓటర్లకు అవసరమైన సహాయం అందించడానికి బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే వారు ఫారం-12ఏ, ఫారం-12 ద్వారా ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, పోస్టల్ బ్యాలెట్ లు పొంది, ఖచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటర్ హెల్ప్ లైన్, సి-విజిల్ యాప్ లను డౌన్లోడ్ చేసుకోవాలని, ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. గత ఎన్నికల అనుభవాల దృష్ట్యా ఏవేని పొరపాట్లు ఉంటే సరిదిద్దుకొని, ఎన్నికల నిర్వహణ వంద శాతం విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ గారు కొంతమందికి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించి, ఇవిఎం యంత్రాలతో హాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు.

# కారును ఢీ కొట్టిన టిప్పర్

**కల్లూరు ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి):** గత ఆదివారం 31-3-2024న ఉదయం సుమారు 9:40 నిమిషాలకు ఖమ్మం శ్రీనగర్ కాలనీకి చెందిన బండి కృష్ణారావు తండ్రి గురుమూర్తి తమ అక్క బావ ను కార్లో తీసుకొని (టీఎస్-04-ఎఫ్ సి-3345) చెన్నూరు మీదుగా ఎర్రమడు వెళ్తుండగా చెన్నూరు దాటిన తర్వాత ఏపీ-39-యు క్యు 8679 నెంబర్ గల టిప్పర్ డ్రైవరు టిప్పర్ ను అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి కృష్ణారావు కారును ఎడమవైపున తగిలించగా కారు డ్యామేజ్ అవ్వడమే కాకుండా అక్క గోగుల మహాలక్ష్మి,బావ గోగుల సత్యనారాయణకు స్వల్ప గాయాలు అవడంతో కల్లూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వడంతో పరిశీలించిన ఎస్సై షాకీర్ టిప్పర్ డ్రైవర్ పేరువంచ గ్రామానికి చెందిన తోట వెంకట సాయి(తండ్రి సత్యనారాయణ) పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ షాకీర్ తెలియజేశారు.

# ప్రభుత్వాన్ని వదిలే ప్రసక్తే లేదు ఎంపీ నామ

**- పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి... ఎకరాకు రూ.25 వేలు పరిహారం చెల్లించాలి..**

**రైతు సమస్యలపై నామ నేతృత్వంలో కలెక్టర్ గౌతమ్ కు వినతి పత్రం అందజేసిన బీఆర్ ఎస్ ప్రతినిధి బృందం...**

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 2 ప్రజాజ్యోతి**
ప్రజలు , రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, పంట నష్టపోయిన రైతులకు సత్వరమే ఎకరాకు 25 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని , ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అదనంగా ఇస్తానన్న 500 రూపాయలు బోనస్ ను తక్షణమే ఇవ్వాలని, మంచినీటి ఎద్దడి లేకుండా సమస్యను పరిష్కరించాలని తదితర సమస్యల పరిష్కారం కోరుతూ బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి నామ నాగేశ్వరరావు నేతృత్వంలో పార్టీ ప్రతినిధి బృందం సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ గౌతమ్ ను కలిసి రైతు సమస్యలపై వినతి పత్రం అందజేశారు .ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ తాగు , సాగునీటి ఎద్దడితో ప్రజలు, రైతులు అల్లాడిపోతున్నారని గతంలో ఎన్నడూ లేని దుస్థితి నేడు దాపురించిందని అన్నారు .సమస్యను పరిష్కరించే వరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తి లేదని, ఎంతటి పోరాటానికి అయినా సిద్ధమని నామ స్పష్టం చేశారు సాగునీరందక చేతికి వచ్చిన పంట ఎండిపోయిందని, వరి , మొక్కజొన్నకు పెద్ద ఎత్తున నష్టం జరిగిందని , ప్రభుత్వం వెంటనే సర్వే చేసి ఎంత నష్టం జరిగిందో అంచనా వేసి వెంటనే రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు ప్రతి ఎకరాకు రూ.25 000 చొప్పున పరిహారం చెల్లించాలని కోరారు .బీఆర్ఎస్ ప్రతినిధి బృందం జిల్లా వ్యాప్తంగా పర్యటించి వరి, మొక్కజొన్న తదితర పంటలు బాగా నష్టపోయినట్లు అంచనా వేయడం జరిగిందని చెప్పారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగిందని సత్వరమే రైతులకు పరిహారం చెల్లించే విషయంలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరినట్టు ఈ సందర్భంగా నామ వెల్లడించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , పార్టీ జిల్లా అధ్యక్షులు ,ఎమ్మెల్సీ తాతా మధు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , పార్టీ నాయకులు కొండబాల కోటేశ్వరావు , మదన్ లాల్, బెల్లం వేణు ,బాణాల వెంకటేశ్వరరావు, చింతకాని మండల పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, కార్యదర్శి వెంకట రామారావు, జడ్పిటిసి తిరుపతి కిషోర్, వైస్ ఎంపీపీ హనుమంతరావు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య, రైతు సమన్వయ సమితి జిల్లా నాయకులు మంకెనరమేష్ , రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ రత్నాకర్ ,సర్పంచుల సంఘం నుంచి అధ్యక్షులు కన్నెబోయిన కుటుంబరావు , మండల నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్జిఓ ఫంక్షనల్ హాల్ నందు ఖమ్మం ముస్లిం యువత ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరైన తుమ్మల



**ఖమ్మం ఏప్రిల్ 2 ప్రజాజ్యోతి**
రంజాన్ నెల ఉపవాసల పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేసి అందరూ కలిసి ఈ ఉపవాస కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇతర మైనారిటీ పెద్దలు పాల్గొన్నారు.

## వీధి కుక్కలు స్వైరవిహారం..

# గొర్రెల మందపై దాడి

**దాడిలో మృతి చెందిన ఆరు గొర్రెపోతులు**

**కుక్కలను అరికట్టడంలో మండల, గ్రామపంచాయతీ అధికారులు నిర్లక్ష్యం**

**దిక్కుతోచని స్థితిలో గొర్రెల కాపరి**

**తిరుమలయపాలెం, ఏప్రిల్ 2 ప్రజాజ్యోతి :**



తిరుమలాయపాలెం మండల పరిధిలోని కాకరవాయి గ్రామంలో వీధి కుక్కలు స్వైరవిహారం చేశాయి. గొర్రెల మందపై దాడి చేసి పలు గొర్రెపోతులను చంపేశాయి. ఈ సంఘటన ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు కాకరవాయి గ్రామానికి చెందిన పచ్చిపాల నాగయ్యకు చెందిన గొర్రెల మంద పై ఉదయం 9 గంటల సమయంలో కుక్కలు దాడి చేసాయి. ఈ ఘటన లో 6 గొర్రెపోతులు మృతి చెందాయని, మృతి చెందిన గొర్రెపోతుల విలువ 80 వేల రూపాయలకు పైగా ఉంటాయని, మరి కొన్ని గొర్రెపోతులకు గాయాలు అయ్యాయని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. బతుకుదెరువు కోసం అప్పుచేసి గొర్రెపోతులను కొనుక్కొని జీవనం సాగిస్తున్న తనకు మండల, గ్రామ పంచాయతీ అధికారులు కుక్కలు అరికట్టడంలో విఫలం కావడం వల్లనే రోడ్డున పడ్డానని ప్రజలతో తన బాధను చెప్పుకుంటున్నారు.

## యార్లగడ్డ నాగేశ్వరరావుకు ఘన నివాళులు

**పాల్గొన్న టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు పల్లా కొండలరావు**

**బోనకల్, ఏప్రిల్ 03, ప్రజాజ్యోతి:**



బొనకల్ మండల కేంద్రంలో జనం సాక్షి దినపత్రిక విలేకరి యార్లగడ్డ శ్రీనివాసరావు తండ్రీ యార్లగడ్డ నాగేశ్వరరావు (62) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం 3:30గంటల సమయంలో గుండె పోటుతో మృతి చెందారు.నాగేశ్వరరావు మృత దేహాన్ని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు పల్లా కొండలరావు,ప్రెస్ క్లబ్ అద్యక్షుడు దేగల వేలాద్రి,గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్,ప్రెస్ క్లబ్ సభ్యులు షేక్ బాజీ షరీఫ్,మందా సత్యనందం,భూక్యా శ్రీనివాసరావు, దారెల్లి రాకేష్ సందర్శించి ఘన నివాళి అర్పించారు.వారి కుటుంబానికి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.